విశాలాంధ్ర గుంటూరు జిల్లా

నారా లోకేష్ తరుపున నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి లోని కార్పొరేషన్ కార్యాలయంలో యువనేత నారా లోకేష్ తరపున కూటమి నేతలు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి రాజకుమారి గనియాకు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందించారు. టీడీపీ సమన్వయకర్త నందం అబద్ధయ్య, జనసేన సమన్వయ కర్త చిల్లపల్లి శ్రీనివాసరావు, బీజేపీ సమన్వయకర్త పంచుమర్తి ప్రసాద్ నేతృత్వంలో నామినేషన్ దాఖలు చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు దాఖలు చేశారు. పాత మంగళగిరి సీతారామ కోవెల నుంచి భారీ ప్రదర్శన నిర్వహించి, కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద గల ఎంటీఎంసీ కార్యాల యంలో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమ ంలో పోతినేని శ్రీనివాసరావు, దామర్ల రాజు, తోట పార్థసారధి, ఆరుద్ర భూలక్ష్మీ, ఆకుల జయసత్య, బొంతు సాంబిరెడ్డి, ఇబ్రహీం, విజయ్ కుమార్, చాగంటి పూర్ణ, జ్యోతిబసు, సంకా బాలాజీ గుప్తా, మైనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-తెనాలి : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న తెలిపారు. తెనాలి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా డబ్బుకు ఆశపడకుండా తమ ఓటు హక్కును సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజున సమయాన్ని పాటించి తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. పరిసర ప్రాంతాల వాసులకు కూడా ఓటు హక్కు వినియోగం గురించి వివరించి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు శ్రావణ్ కుమార్ నామినేషన్

విశాలాంధ్ర-తాడికొండ : తాడికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ శుక్రవారం నామినేషన్ వేయనున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. స్థానిక అడ్డరోడ్డు సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పార్టీ కార్యాలయం కోరింది.

నామినేషన్ వేసిన జంజనం

విశాలాంధ్ర-తాడికొండ : తాడికొండ మండలం నిడుముక్కల గ్రామా నికి చెందిన జంజనం కోటేశ్వరరావు గురువారం మంగళగిరి మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ వేశారు. కోటేశ్వరరావు ఆంధ్ర రాష్ట్ర సమితి అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. తన స్వగ్రామం నిడుముక్కల. దర్గాలో పూజలు నిర్వహించిన అనంతరంర్యాలీగా బయలుదేరి మంగళగిరి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. తన మద్దతుదారులతో మున్సి పల్ కార్యాలయంలో నామినేషన్ వేశారు. అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీవై అభ్యర్థి ఎస్ఎస్ రాణి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన తొలి రోజు మొదటి నామినేషన్ బీసీవై అభ్యర్థి ఎస్ఎస్ రాణి ఆలియాస్ మహాలక్ష్మి గురువారం స్థానిక ప్రత్తిపాడు తహశీల్ధార్ కార్యాలయంలో దాఖలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీరు, రోడ్ల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, ప్రతి ఇంటికీ వెళ్లి ఇంకా సమస్యల గురించి అడిగి తెలుసుకుని ఓటు వేయాలని అభ్యర్థిస్తానని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ఆమె తెలిపారు.

పల్లెల్లో వైసీపీ ప్రచారం

విశాలాంధ్ర-తెనాలి : కొల్లిపర మండలం, వల్లభాపురం, అత్తలూరి వారి పాలెం, దంతులూరు, కుంచవరం గ్రామాల్లో వైసీపీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ గురువారం రోడ్ షో నిర్వహించారు. దంతులూరు గ్రామంలో రోడ్ షోకు ఆ పరిసర గ్రామ స్థానిక నాయకులు స్వాగతం పలికారు. శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వాల కంటే తమ ప్రభుత్వం పేదప్రజలకు అన్ని రంగాల్లో సహాయ సహకారాలు అందించిందని దానికి కృతజ్ఞతగా తమకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించే ఏర్పాట్లు చేశారని అన్నారు. తదుపరి అత్తలూరివారి పాలెం, దంతులూరు, కుంచవరం గ్రామాల్లో కూడా రోడ్‌షో కొనసాగించారు.

ముస్లీం యువతులకు పెళ్ళి కానుక

విశాలాంధ్ర- తెనాలి : జాపర్ సాదిబాషా మైనారిటీ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లిం యువతుల వివాహాలకు గురువారం జెహెజ్ వస్తువులు 18 మందికి రూ.8 లక్షల రూపాయల విలువ గల వస్తువులను ట్రస్ట్ ఫౌండర్ డాజాపర్ సాది భాషా, ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లు అందజేశారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ ట్రస్టు పేదలకు సహకారం అందించడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగించాలన్నారు. పెళ్ళి కానుక తీసుకున్న వారు తమకు గౌరవంగా ఇచ్చిన ఈ కానుకను గుర్తు పెట్టుకోవాలని, వారికి కృతజ్ఞతలు తెలియజేయాలని చెప్పారు. సమాజంలో సహకారం అనేది చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరూ ఆ క్రమంలో పయనిస్తే పేదలందరూ సంతోషంగా ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి డా.పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మైనారిటి అధికార ప్రతినిధి ఖుద్దూస్, షేక్ అన్వర్, షేక్ అబ్బాస్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువలో పూడిక తీయించండి

విశాలాంధ్ర-పెదనందిపాడు : మండలంలోని రావిపాడు గ్రామంలో గత 20 రోజులుగా మురుగు కాలువలో పారవలసిన మురుగునీరు రోడ్ల మీద నిల్వ ఉన్నా రావిపాడు గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు ఈ మురుగునీటి సమస్యపై పంచాయతీ వారికి ఫిర్యాదు చేసిన కనీసం వారి నుంచి స్పందన లేదన్నారు. పంచాయతీ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోయారు. ఈ విధంగా మురుగునీరు నడిరోడ్డుపై నిల్వ ఉండటం వల్ల మురుగు దుర్వాసనకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ వారు మురుగు కాలువలోని పూడికను తీయించి మురుగునీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు అభ్యర్థిస్తున్నారు.

అజయ్‌కుమార్‌ను గెలిపించండి

■ సీపీఐ, సీపీఎం నాయకుల ప్రచారం

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు చాకలిగుంటలో ఇండియా కూటమి-కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరిచిన గుంటూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల గుర్తు కంకి కొడవలిపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ సీపీఐ, సీపీఎం నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల అంజిబాబు, నగర సమితి సభ్యులు జంగాల చైతన్య, నూతలపాటి చిన్న, పి.జగన్నాధం, సీపీఎం నాయకులు కార్తీక్, సైదా తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో కోలాహలంగా నామినేషన్ దాఖలు

- 10 మంది అభ్యర్థులు 14 నామినేషన్లు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు నామినేషన్ల ప్రారంభ రోజైన గురువారం కోలాహలంగా నామినేషన్ దాఖలు చేశారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా గురువారం ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు 10 మంది అభ్యర్థులు 14 నామినేషన్లు దాఖలు చేసినట్లు మంగళగిరి నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజకుమారి తెలిపారు. ప్రధాన ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మంగళగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తరపున టీడీపీ పార్టీ నాయకులు రెండు నామినేషన్లను దాఖలు చేశారు. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆ పార్టీ అధ్యక్షులు షేక్ జలీల్, భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్, జై భీమ్ రావ్ భారత్ పార్టీ నుంచి అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ నుంచి అధ్యక్షులు జంజనం కోటేశ్వరావు, జంజనం పద్మలు ఒక్కొక్క నామినేషన్ సెట్‌ను దాఖలు చేశారు. వీరుతోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా దానబోయిన వెంకట శివాజీ మూడు సెట్లు, బండ్ల బిక్షయ్య, నైనాల లావణ్యలు ఒక సెట్టు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ప్రత్యేకించి తెలుగుదేశం పార్టీ నుంచి నామినేషన్ వేసేందుకు ఆ పార్టీ నాయకులు, కార్య కర్తలు వేలాదిగా ర్యాలీగా తరలివచ్చారు. అదేవిధంగా బీసీవై పార్టీ నుంచి బోడె రామచంద్ర యాదవ్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా తరలివచ్చి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఏఆర్ఎస్ పార్టీ నుంచి అధ్యక్షులు జంజనం కోటేశ్వరావు, నగరంలో ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేసేందుకు తరలివచ్చారు. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ జలీల్, జై భీమ్ రావ్ పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్, కార్యకర్తల అభిమానులతో తరలివచ్చారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభ రోజైన ప్రధాన పార్టీలతో స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్ దాఖలు చేయడానికి రావడంతో మంగళగిరి నగరం అంతా ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కోలాహాలంగా మారింది.

నారా లోకేష్ నామినేషన్‌కు భారీగా తరలిన తేదెపా నాయకులు

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరిలో నామినేషన్ వేయనున్న సందర్భంగా టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ప్రజలు ఆటోల్లో..బైకుల్లో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాధవికి మద్దతు ప్రకటించిన మంద కృష్ణ మాదిగ

విశాలాంధ్ర-గుంటూరు : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవికి మద్దతు ప్రకటించారు. గుంటూరులోని తన నివాసానికి విచ్చేసిన మందకృష్ణ మాదిగకి స్వాగతం పలికి, పుష్పగుచ్ఛంను అందజేశారు.

వైసీపీలోకి పలువురు చేరిక

విశాలాంధ్ర-తాడేపల్లి: కార్పొరేషన్ పరిధిలోని ప్రకాష్ నగర్ కి చెందిన రెల్లిస్ సామాజిక వర్గానికి చెందిన 50 కుటుంబాల వారు గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, జెసియస్ జిల్లా కో ఆర్డినేటర్ ఈదులమూడి డేవిడ్, స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు జీలగ గాలయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కాసాల మురళి, పెరికల రమేష్, ఇల్లపు సూర్యతేజ కుమార్, కొమ్మర ఉమాశంకర్, కోన కాంచన, కాసాల లీల, వేముల కోటేశ్వరి, ఇల్లపు గాయత్రి, పఠాన్ షఫి, జాఫర్ బేగ్, పఠాన్ గౌస్, షేక్ గౌస్, షేక్ వలి, షేక్ బాజీ, మన్సూర్ బేగ్ తదితరులు ఉన్నారు.

రాజధానిగా అమరావతి ఉండాలని జేఏసీ ప్రచారం

విశాలాంధ్ర-తాడేపల్లి: అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలనే లక్ష్యంతో అమరావతి జేఏసీ సమన్వయ కమిటీ నాయకులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పెనుమాకలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కళ్ళం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత 12 రోజుల నుంచి ఏ పార్టీ అయితే అధికారంలోకి వస్తే అమరావతి రాజధాని నిలుస్తుందో భవిష్యత్తు బాగుంటు ందో వాళ్లనే ఆలోచించుకోమని చెబుతూ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కట్ట రాజేంద్ర, చిలక బసవయ్య, తోట పార్థసారథి, ఆకుల ఉమామహేశ్వరరావు, స్వరాజ్రావు, చలపతిరావు, యుగం ధర్, లక్ష్మి, రాజధాని రైతులు, మహిళలు పాల్గొన్నారు.

మువ్వా పెద బాపిరెడ్డికి ఘన సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నాటక రంగ దినోత్సవం సందర్భంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రముఖ రంగస్థల నటులు, గాయకులు మువ్వా పెద బాపిరెడ్డిని అవగాహన సంస్థ సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. పౌరాణిక నాటక పద్యాలతో పలువురు గాయకులు ఆలపించారు. అవగాహన సాంస్కృతిక కార్యక్ర మాల కో-ఆర్డినేటర్ బిళ్ళ అశోక్ మాట్లాడుతూ మువ్వా పెద బాపిరెడ్డి చదువుకుంటున్న సమయంలోనే బాల నాగమ్మ నాటకంలో బాలవర్ధిరాజు గానూ, వీరబ్రహ్మేంద్ర స్వామి నాటక ంలో సిద్ధయ్య పాత్రలోనూ, లంకెల బిందెలు చైర్మన్ చెడపకురా చెడేవు అనే నాటకాలలో ప్రదర్శనలు ఇచ్చి అందరి అభిమానం పొందారన్నారు. కార్యక్రమంలో వివిధ సంస్థ ప్రతి నిధులు బొల్లేపల్లి సుబ్బారావు, థామస్‌చంద్రబాబు, వెంకాయమ్మ,యార్లగడ్డ లక్ష్మీ, ఆయుబ్ ఖాన్‌లు పాల్గొన్నారు.

నారా లోకేష్ నామినేషన్‌కు తరలిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-తాడేపల్లి: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ఉండవల్లి టిడిపి కార్యాలయం వద్ద నుండి తెలుగు యువత గుంటూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నామినేషన్ కార్యక్రమానికి ఆటోలో, బైక్ పై భారీగా తరలి వెళ్లారు. లింగం శెట్టి కిషోర్ కుమార్, దొప్పలపూడి జ్యోతి బసు, గాదె వినయ్, లాం నరేష్, గాదె శ్రీనివాసరావు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు సిగిర్ శెట్టి రాజా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మా రెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో : నారా లోకేష్ నామినేషన్ కార్యక్రమం సందర్భంగా గురువారం ఎంటిఎంసి పరిధిలోని గుండిమెడ నుండి టిడిపి తాడేపల్లి మండల రూరల్ పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో మంగళగిరి నారా లోకేష్ నామినేషన్ కార్యక్రమానికి టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. చిగురుపాటి సుబ్బారావు, గుండిమెడ రమేష్, నామ తోటి రాంబాబు, కాసింబాబు, నాగుల్, తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులను గాలికొదిలేసిన వైసీపీ ప్రభుత్వం

- పీవీకే నాయుడు మార్కెట్ వద్ద ప్రచారంలో మస్తాన్‌వలి ఆగ్రహం

విశాలాంధ్ర-గుంటూరు : చిరు వ్యాపారుల సమస్యలను పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం వారిని గాలికొదిలేసిందని ఇండియా కూటమి గుంటూరు తూర్పు నియోజకవర్గ అభ్యర్థి షేక్ మస్తాన్‌వలి ఆగ్రహం వ్యక్తం చేశారు. పీవీకే నాయుడు కూరగాయాల మార్కెట్, చేపల మార్కెట్ వద్ద గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిరు వ్యాపారులను పేరు పేరున పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిరు వ్యాపారులకు ఇండియా కూటమి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం మస్తాన్‌వలి మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో వైసీపీ ప్రభుత్వం కూర గాయల మార్కెట్‌ను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. చిరువ్యాపా రులు, కొనుగోలు దారులు పడుతున్న ఇబ్బందులకు వైసీపీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికలలో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మార్కెట్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, రత్తయ్య, సాంబయ్య, బుజ్జి, జాని, మోబిన్, రెహమాన్, అమీద్, తిరుమల రావు, కరీమ్, మౌలాలి, సలాం, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలో పెట్టుబడుల్లో రాష్ట్రం ప్రథమ స్థానం

విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గెలవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ ప్రజలను చైతన్యపరుస్తూ నియోజకవర్గంలో జరిగే పెడల్ ఫర్ ప్రోగ్రెస్ (సైకిల్‌యాత్ర)ను విజయవంతం చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి గల్లా మాధవి పిలుపునిచ్చారు. గురువారం గుంటూరు పశ్చిమలో తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ ఆధ్వర్యంలో చేపిట్టిన సైకిల్ యాత్రను మాధవి ప్రారంభించారు. ముందుగా వేళాంగిణి నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ నిరుద్యోగ యువత సమస్యలు తెలుసుకునేందుకే సైకిల్ యాత్ర చేస్తున్నామన్నారు. యువత చైతన్యంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్లు లేక యువకులు రోడ్లపై తిరుగుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తిరిగి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రగతి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శేషయ్య, రావెళ్ల వెంకటరమణ (పార్లమెంట్ అధ్యక్షుడు), వంశి కృష్ణ (నియోజకవర్గ అధ్యక్షులు), తెలగతోటి సుధీర్, వడ్లమూడి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వంలోనే గిరిజనులకు న్యాయం

విశాలాంధ్ర-మేడికొండూరు: టీడీపీ ప్రభుత్వంలోనే గిరిజనులకు న్యాయం జరుగుతుందని టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ అన్నారు. గురువారం మేడికొండూరు మండల పరిధిలోని పేరేచర్ల గ్రామంలోని యస్టీ కాలనీ నందు యస్టీ కుటుంబాల ఇంటి ఇంటికి తిరిగి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం చేశారు. టీడీపీ తీసుకువచ్చిన సూపర్ సిక్స్ పథకాల గురించి మేడా రామకృష్ణ ఓటర్లకు వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే గిరిజనుల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఆర్థికంగా, సామాజికంగాను, విద్యపరంగా, ఉన్నతమైన స్థానాలకు టీడీపీ హయాంలోనే గిరిజనులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. స్థానిక యస్టీ సెల్ నాయకులు కుంభా శ్రీను, మేడా శంకర్, కుంభా గోపి, రాంబాబు, ఏడుకొండలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భాజపా సారధ్యంలోని ఎన్డీఏను ఓడించండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆర్ఎస్ఎస్ ఎజెండాతో భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ అంతర్జాతీయ జాతీయ పెట్టుబడిదారులకు దాసోహం అంటున్న ఫాసిస్టు బీజేపీ సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పీజే జేమ్స్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బ్రాడీపేటలో ఉన్న ఎస్‌హెచ్‌ఓ సమావేశ మందిరంలో సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. పీజే జేమ్స్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో భాజపా మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దేశంలో కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, క్రూరమైన చట్టాలు, ప్రజా వ్యతిరేక జీఎస్టీ పన్ను విధానాలు, కార్పొరేట్ శక్తుల అనుకూల పర్యా వరణ నిబంధనలు, అదాని, అంబానీ వంటి కార్పొరేట్లకు ఊడిగం చేసే దివాలాకోరు భాజపా విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేసి ఓడించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ ఎంఎల్ రెడ్‌స్టార్ పోలీస్ బ్యూరో సభ్యులు మనవ హరిప్రసాద్, ఆంధ్రప్రదేశ్ కమిటీ కార్యదర్శి కొల్లిపర వెంకటేశ్వర రావు, వెనిగళ్ళ పుష్పలత, జి.వెంకట్, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర-గుంటూరు : శేకూరు గౌడ పాలెంలో శ్రీ సీతారాముల కళ్యాణం మోర్ల సుబ్బారావు వేజండ్లమ్మ దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. గత 25 సంవత్సరాలుగా వీరి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహిస్తున్నందుకు గ్రామస్తులంతా అభినందించారు. వీరు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. తాతల నాటి రామాలయంలో ప్రతి సంవత్సరం కళ్యాణ వేడుకలు జరిపించి భక్తులందరికి అన్న సంతర్పణ చేశారు.

గుంటూరు పార్లమెంట్‌కు ఐదుగురు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-గుంటూరు : నామినేషన్ల తొలి రోజు గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి ఐదు మంది అభ్యర్థులు నామినేషన్లను గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. వేణుగోపాల్ రెడ్డికి గురువారం అందజేశారు. వీరిలో నలుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఉన్నారు. నామినేషన్ అందజేసిన వారిలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి అంబటి చలమయ్య, ఇండిపెండెంట్‌గా డి.రత్నం, గాయత్రి. ఎ, ఎ.శ్రీకృష్ణ, షేక్ అస్లాంలు ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ స్వీకరణకు హెల్ప్ డెస్క్ : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా అదర్ పోలింగ్ ఆఫీసర్ (ఓపిఓ) విధులు కేటాయించబడి గుంటూరు తూర్పు నియోజకవర్గంలో (95) ఓటు ఉన్న వారి పోస్టల్ బ్యాలెట్ స్వీకరణకు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని గుంటూరు నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి(ఆర్ఓ) కీర్తి చేకూరి తెలిపారు. గురువారం కమిషనర్ హెల్ప్ డెస్క్‌ని పరిశీలించి పోస్టల్ బ్యాలెట్ స్వీకరణపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఓటు ఉండి 2024 సాదారణ ఎన్నికల ప్రక్రియలో ఓపిఓ విధులు కేటాయించబడిన ఉద్యోగులకు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయ ంలోని హెల్ప్‌డెస్క్‌లో ఫారం-12(2 కాపీలు) అందించాలని తెలిపారు. ఫారం-12తో పాటుగా ఓటర్ ఎపిక్ కార్డ్, డ్యూటీ ఆర్డర్ కాపి ఇవ్వాలన్నారు.

నోటీస్ బోర్డ్‌ల్లో నామినేషన్ల నోటిఫికేషన్ ఫారం సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం నామినేషన్ల నోటిఫికేషన్ ఫారం-1 నోటీసుని నోటీస్ బోర్డ్ ల్లో ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

22వ తేదీలోపు ఫారం-12 అందించాలి: అదనపు కమిషనర్

పోలింగ్ విధులు కేటాయించబడిన పశ్చిమ నియోజకవర్గ ఉద్యోగులు ఈ నెల 22వ తారీఖు లోపు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని ఎలక్షన్ సెల్‌లో ఫారం-12లను అందించాలని, పోస్టల్ బ్యాలెట్ ఫారాల స్వీకరణకు ప్రతేక సిబ్బందిని కేటాయించామని నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

టీడీపీ దుర్మార్గాలన్నీ ప్రజలకు తెలుసు

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని

విశాలాంధ్ర-గుంటూరు : టీడీపీ అధికారంలో ఉండగా.. ఎన్ని దౌర్జన్యాలు చేసిందో, ఎన్ని అక్రమాలకు పాల్పడిందో ప్రజలందరికీ తెలుసని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు నగరంలోని 18, 52 డివిజన్‌లలో గురువారం మనతో మన రజినమ్మ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గడపగడపకూ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో రెండున్నర లక్షలకోట్ల సంక్షేమం ప్రజలకు నేరుగా అందిందని చెప్పారు. లక్ష కోట్లకు పైగా పారిశ్రామిక పెట్టుబడులు ఆచరణ రూపం దాల్చాయని తెలిపారు. రాష్ట్రంలో గతమెన్నడూ ఎరుగనంత అభివృద్ధి ఈ ఐదేళ్లలోనే జరిగిందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో రంగరించి సమన్వయం చేయగల పాలనాదక్షుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు.

గుంటూరు వెస్ట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా : గుంటూరు వెస్ట్ నియోజకవర్గం నుంచి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వైఎస్సార్‌సీపీ గుంటూరు వెస్ట్ అభ్యర్థి విడదల రజిని అన్నారు. మనతో మన రజినమ్మ కార్యక్రమంలో భాగంగా మంత్రి రజిని 20వ డివిజన్‌లోని నల్లచెరువు 17, 18, 19, 20వ లైన్‌లలో పర్యటించారు. కార్యక్రమంలో 20వ డివిజన్ వైఎస్సార్‌సీపీ డివిజన్ నాయకులు కంతేటి శ్యామ్, ఖాజా మొహియుద్దీన్, శ్రీనివాసరెడ్డి, రామిశెట్టి రవి, నాగూర్, ఇర్ఫాన్, జుబేర్, టెంట్ హౌస్ బాబు, ఇబ్రహీం, బాబు తదితరులు పాల్గొన్నారు. 52వ డివిజన్‌లో చంద్రయ్య నగర్, రజక కాలనీ, సగర కాలనీ 16వ లైనులో పర్యటించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్, మాజీ కార్పొరేటర్ ఆలా సాంబశివరావు, డివిజన్ అధ్యక్షుడు మాదాల కిరణ్, మద్దుల రాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెరిగేందుకు కృషి 'లెట్స్‌ఓట్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్న యువ ఓటర్లను చైతన్యపరిచేం దుకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా ఈ నెల 27న గుంటూరుకు రానున్నట్లు లెట్స్‌ఓట్ సంస్థ నాయకులు సీఎస్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయం 7గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్ నుంచి స్థానిక బ్రాడీపేటలోని అంబేద్కర్ విగ్రహం సెంటర్ వరకు విద్యార్థుల యువజన ఆధ్వర్యంలో ప్రదర్శన జరుగుతుంద న్నారు. ఈ మేరకు గురువారం లెట్స్‌ఓట్ సంస్థ సభ్యులు స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం వాకింగ్ ట్రాక్ నుంచి ప్లే కార్డ్స్ పట్టుకుని కరపత్రాలు పంచుతూ చైతన్య గీతాలు ఓటర్లకు అవగాహన కల్పించారు. అనంతరం సీఎస్ నాయుడు మాట్లాడుతూ జాతీయ ఎన్నికల కమిషన్ గుర్తింపు పొందిన లెట్స్‌ఓట్ ఆర్గనైజేషన్ గత 10 సంవత్సరాలుగా జాతీయ స్థాయితో పాటు రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రజాస్వామ్యం మనుగడలో ఓటరు ప్రాధాన్యత తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత బ్యాంక్ ఉద్యోగుల సంఘం నాయకులు బుల్లి కుమార్, జీవిత భీమా సంస్థ యూనియన్ నాయకులు సీతా రమేష్, ప్రొఫెసర్ ఎం.మాలకొండయ్య, బాలాజీ శ్రీనివాస్, ప్రొఫెసర్ శివాజీ, లక్ష్మీనారాయణ రెడ్డి, తేజో కృష్ణ, ఇందిరా, పద్మజ, వేణుశ్రీ, హేమలత, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

వేసవి ఎండలు తస్మాత్ జాగ్రత్త

- డాక్టర్ అనూష

విశాలాంధ్ర-మంగళగిరి : వేసవి ఎండలకు వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగళగిరి గణపతి నగర్‌లోని ఇందిరానగర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పి.అనూష అన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వేసవిలో వచ్చే వ్యాధులు, లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆమె మీడియాకు వివరించారు. వేసవిలో సాధారణంగా వడదెబ్బ, డీహైడ్రేషన్ వ్యాధులు వస్తాయని, సరైన సమయంలో చికిత్స తీసుకోని ఎడల ప్రాణాంతకం అవుతుందన్నారు. వడదెబ్బకు గురైన వారిలో నీటి శాతం తగ్గి, శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరుగుతుందన్నారు. దీంతో గుండె, రక్తనాళాలు, కిడ్నీలు దెబ్బ తింటాయన్నారు. శరీరంలోని లవణాలు చెమట రూపంలో బయటకు వెళ్లడంతో మనిషి నిరసించి జ్వరము, వాంతులు, విరోచ నాలు, తల తిరగడం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయన్నారు. వడదెబ్బ తగిలిన వారిని వెంటనే నీడలోకి తీసుకువెళ్లాల న్నారు. బట్టలు వదులు చేసి చల్లటి నీటితో శరీరాన్ని తుడిచి శరీర ఉష్ణోగ్రతలు తగ్గేలా చేయాలని, సమస్య తీవ్రతను బట్టి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించా లన్నారు. గర్భిణీ మహిళలు, పిల్లలు, వృద్ధులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాల న్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 5 గంటల వరకు ఎండకు దూరంగా ఉండాలన్నారు. ప్రతిఒక్కరు రోజుకు ఐదు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలని నీరసంగా ఉంటే ఓఆర్ఎస్, గ్లూకోస్ కలిపిన నీటిని తీసుకోవాలన్నారు. ఇంటిలోనే కాచి చల్లార్చిన లీటర్ నీటిలో అర స్పూన్ సాల్ట్, ఆరు స్పూన్ల షుగర్ వేసి ఓఆర్ఎస్‌ను తయారు చేసుకొని నీరసంగా ఉన్న ప్పుడు తీసుకోవచ్చన్నారు. వేపుడు పదార్థాలు టీ, కాఫీ, జంక్ ఫుడ్స్, ఆల్కహాల్ తగ్గించాల న్నారు. పిల్లలకు మెత్తని నూలు దుస్తులు వేసి ద్రవ పదార్థాలు ఎక్కువగా ఇవ్వాలన్నారు. పుచ్చకాయ, కొబ్బరి బొండం, తాటి ముంజలు, కీరదోస వంటివి నీటి శాతం పెంచి అధిక లవణాలను శరీరానికి అందిస్తాయన్నారు. ఎండ లోకి వెళ్ళేటప్పుడు తలకు టోపీలు ధరించి, నల్ల దుస్తులకు దూరంగా ఉండాల న్నారు. యూపీహెచ్‌సీలో ఓఆర్ఎస్ డ్రింక్ కార్నర్‌ను ఏర్పాటు చేయడంతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంద న్నారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని యూపీహెచ్‌సీలలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష విజ్ఞప్తి చేశారు.

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్
కో-ఆపరేటీవ్ ట్రిబునల్ - విజయవాడ
ఎం.పి.నెం.85/2023 ఇన్ సి.టి.ఎ. నెం.93/12
బిట్వీన్
ఈద కోటిరెడ్డి - పిటిషనర్/అప్పిలెంట్స్
మరియు
ఇరికేపల్లి మిల్క్ ప్రొడక్ట్ కోపరేటీవ్ సొసైటీ మరియు అదర్స్ - రెస్పాండెంట్స్
రెస్పాండెంట్ - 1 : ఇరికేపల్లి మిల్క్ ప్రొడక్ట్ కోపరేటీవ్ సొసైటీ, ఇరికేపల్లి, దాచేపల్లి మండలం, గుంటూరు జిల్లా
Rep by its పర్సన్ ఇన్‌ఛార్జ్, ఎస్.కె. రహమ్‌తుల్లా, సంగం డైరీ, వడ్లమూడి, గుంటూరుజిల్లా.
పై నెంబర్ పిటిషన్‌లో రెస్పాండెంట్ 1కి నోటీసు జారీ చేయు నిమిత్తం శ్రీకోర్టువారు ప్రత్యామ్నాయ సర్వీసుగా పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డరు వేసియున్నారు. కావున రెస్పాండెంట్ 1పై పిటిషన్ 1-5-2024వ ఉదయం గం.10.30ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, మీ తరఫు న్యాయవాది ద్వారాకాని హాజరై అభ్యంతరములు తెలియజేయగలరు. లేనియెడల శ్రీకోర్టువారు పరోక్షమున తీర్మానించెదరు.
వాయిదా : 1-5-2024
పి. శ్రీనివాస్, అడ్వకేట్,
గవర్నరుపేట, విజయవాడ-2
సెల్ : 9849770625

పాస్‌పోర్ట్ పోయినది
నేను కాకుమాను సాగర్ శౌరిబాబు, తండ్రి : జోజి, నివాసం : డోరు నెం.7-6-351/18, రాజీవ్‌గాంధీ నగర్, 1వ లైను, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్, ఇండియా, ఆధార్ నెం. 2744 9445 2309, నేను గుంటూరు లోని మా ఇంటి నుండి బైక్ పై అరండల్‌పేటకు వెళుతుండగా నాకు చెందిన ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.J7844310 పోయినది. నేను ఎంత వెతికినను కనిపించలేదు. కావున నా పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన ఎడల సంబంధిత అధికారులకు సమర్పించెదనని అఫిడవిట్ తేది.18-04-2024లో తెలియజేయడమైనది.
© 8309710015

CHANGE OF NAME
I, SHAIK SALMA SULTANA (Old Name), W/o. SYED AKBAR BASHA, Resident of Door No.19-7-2/1, Hussain Nagar 2nd Lane, Ponnur Road, Guntur - 522003, Guntur District, Andhra Pradesh. I have changed my name as SYED SALMA SULTHANA (New Name) W/o. SYED AKBAR BASHA. Hereafter my name is known as SYED SALMA SULTHANA (New Name) W/o. SYED AKBAR BASHA.

CHANGE OF NAME
We, TELAPROLU KALYAN CHAKRAVARTHY and TELAPROLU VENKATA SAI SAMYUKTHA are the parents of TELAPROLU PRIYA HAMSIKA (Minor) (old name) Resident of Door No.26-176, Flat No.502, Sai Srinivasam, Ashok Nagar 3rd Lane, Main Road, Guntur, Guntur District - 522007, A.P. We have changed our daughter's name to TELAPROLU SAI PRIYA HAMSIKA (New Name). Hereafter she will be called TELAPROLU SAI PRIYA HAMSIKA (New Name).

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

నరసరావుపేటలో కోలాహలంగా నామినేషన్ల ప్రక్రియ

- నామినేషన్లు వేసిన టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

విశాలాంధ్ర-నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్‌ల స్వీకరణ ప్రారంభమయిన మొదటిరోజు నరసరావుపేట పార్లమెంట్ టీడీపీ ఎంపీ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవ రాయలు పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, పార్లమెంటు రిటర్నింగ్ అధికారి లోతేటి శివశంకర్ కి గురువారం రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేసారు. ఎన్నికల సిబ్బంది నామినేషన్ క్షుణ్ణంగా పరిశీలించి నామినేషన్ స్వీకరించారు. నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కుటమి ఎమ్మెల్యే అభ్యర్థి డా.చదలవాడ అరవింద బాబు గురువారం నామినేషన్లను నియోజకవర్గ ఎన్నికల కార్యాలయంలో ఎన్నికల అధికారి పి.సరోజినికి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందచేశారు. డా.చదలవాడ అరవింద బాబును టీడీపీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ మీరవాలిలు ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రాల పై సంతకాలు చేశారు. అరవింద బాబు మీడియాతో మాట్లాడుతూ నరసరావు పేట కుటమి నాయకులు, కార్యకర్తల మద్దతుతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే తటస్తులు తనకు ఓట్లు వేసి గెలిపిస్తారన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. జనసేన ఇన్-చార్జ్ సయ్యద్ జిలానీ, బీజేపీ నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, టీడీపీ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య, కపిలవాయి విజయ్ కుమార్, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, మన్నవ మోహన్ కృష్ణ, వేల్పుల సింహాద్రి యాదవ్, షేక్ మీరవాలి, కొట్ట కిరణ్, న్యాయవాదులు చంద్ర ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు కృషి చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: పలనాడు జిల్లాలో తొలిసారిగా నిర్వహిస్తున్న సార్వత్రిక ఎన్నికలు 0 శాతం శాతం వైలెన్స్ లేకుండా, 0 శాతం రీపోలింగ్ లేకుండా ఎన్నికలు విజయవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది అందరూ వారి వారి స్థాయిలో సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివ శంకర్ లోతేటి కోరారు. నరసరావు పేట కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, మండల, సెక్టర్ అధికారులు పోలీసు సిబ్బంది తదితరులతో ఎన్నికల సన్నద్ధత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరూ కట్టుబడి, అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. సి విజిల్ యాప్ అమలులో జిల్లా ముందు వరుసలో పల్నాడు జిల్లా ఉన్నదని అన్నారు. ఎలక్షన్ సీజన్ మేనేజ్మెంట్ సిస్టంలో తనిఖీలను ముమ్మరం చేయాలని ఎక్కడ కూడా అలసత్వం ప్రదర్శించ కుండా విధులు నిర్వహించాలన్నారు. పల్నాడు జిల్లాలో మొత్తం 557 క్రిటికల్ మరియు వల్న రబుల్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని అన్నారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరూ బాధ్యతతో విధులు నిర్వహించా లన్నారు. హెూమ్ ఓటింగ్ ప్రక్రియ పై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీ లకు ఒకేసారి ఒకే రోజున ఒకే సమయంలో ఊరేగింపులకు అవకాశం ఇవ్వవద్దని వీలైనంత వరకు ర్యాలీలను పక్క రోజుకి మార్చుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎస్పీ బిందు మాధవ్ రిటర్నింగ్ అధికారులు, పోలీసు అధికారులతో పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, అడిషనల్ సూపర్ నిండా పోలీస్ రాఘవేంద్ర, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

విశాలాంధ్ర-నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించి వ్యయ పరిశీలకులుగా నియమించ బడిన సుమీత్ కుమార్, అసెంబ్లీ నియోజకవర్గం పల్నాడు జిల్లాకు సంబం ధించి గౌతమన్ గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి శివ శంకర్ లోతటి వారిని మర్యాదపూర్వకంగా కలిసి కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేసిన ఎన్నికల వ్యయ పరిశీలకుల విభాగాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను, మీడియా సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, వ్యయ పరిశీలకులకు తగు సూచనలు సలహాలు అందజేశారు.

ఓటర్లకు భరోసా కల్పిస్తూ పోలీసుల కవాతు

విశాలాంధ్ర-రెంటచింతల: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజల భద్రతకు మేమున్నామని భరోసా కల్పించేందుకు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారు. గురువారం సాయంత్రం మండలంలోని రెంటాల, మంచికల్లు, మిట్టగుడిపాడు, పాల్వాయి, తుమృకోట గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఓటరూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన తన ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించుకునేలా భద్రత, భరోసా ఉంటుందని తెలియజేస్తూ ఆత్మస్థైర్యాన్ని కల్పించేందుకు కేంద్ర బలగాలతో ఆయా గ్రామాల్లో కవాతు నిర్వహించడం జరిగిందని స్థానిక ఎస్సై నారాయణ రెడ్డి తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకై గ్రామాల్లో పోలీసులు కవాతు చేపట్టినట్లు గురజాల డీఎస్పీ పల్లపురాజు పేర్కొన్నారు. కవాతులో కారంపూడి సిఐ చినమల్లయ్య,40 కేంద్ర సాయుధ బలగాలు, 60 జిల్లా పోలీసు దళాలు పాల్గొన్నాయి.

మొదటిరోజు రెండు నామినేషన్లు దాఖలు



విశాలాంధ్ర-గురజాల: వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గురువారం నుంచి మొదలైన నామినేషన్ ప్రక్రి యలో భాగంగా మొదటి రోజు గురజాల అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి రమణ కాంత్‌రెడ్డి తెలిపారు. నేషనల్ నవక్రాంతి పార్టీ తరపున ఆ పార్టీ వ్యవస్థాపకుడు కనకం శ్రీనివాసరావు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున ఎర్రమోతు ప్రసాదరావు తమ నామినేషన్లు దాఖలు చేశారు.

రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం



విశాలాంధ్ర-మాచర్ల: నాలుగుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి నియోజక వర్గ అభివృద్ధికి పాటు పడిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డిని మరోసారి గెలిపించాలని ఆయన సతీమణి పిన్నెల్లి రమా పట్టణ వాసులను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురు వారం పట్టణంలోని 26, 27వ వార్డు లలో ఆమె పర్యటించారు. జగన్ పాలనలో పేదల కోసం అందించిన సంక్షేమ పథకాలతో, ప్రతి ఒక్కరూ పొందిన లబ్ధిని ఆమె ఇంటింటికి వివరించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి ఎమ్మెల్యేగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గెలుపు అందరూ కృషి చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాసశర్మ, తురకా కిషోర్, యరబోతుల శ్రీనివాస రావు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, గట్ల కోటిరెడ్డి, బాల బోయిన పాపారావు తదితరులు పాల్గొన్నారు.

శాలివాహన నియోజకవర్గ కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : గురజాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి గురువారం కుమ్మర/శాలివాహన నియోజక వర్గ కరపత్రం ఆవిష్కరణ గావించారు. వైసీపీ ప్రభుత్వంలో కుమ్మ ర్లకు అందించిన సంక్షేమ పథకాలు గురజాల నియోజకవర్గంలో ఉన్న కుమ్మర్ల గడప గడపకు తెలియజేయటం ఈ కరపత్రం ముఖ్య ఉద్దేశం అని ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపల్లి లలిత్ ప్రజాపతి అన్నారు. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కుమ్మర్ల అభివృద్ధికి, సామాజిక రాజకీయ గుర్తింపునకు వైఎస్సార్ కృషి చేశారని, ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కుమ్మర్లకు ప్రత్యేక కార్పొరేషన్, తొలి తెలుగు మహిళ కవయిత్రి మొల్ల జయంతిని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. నవరత్నాల ద్వారా ప్రతి పేదవానికి కావలసిన విద్య, వైద్యం, ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. మరోసారి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వస్తేనే బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ కుమ్మర సంఘం నాయకులు కానుళ్ళ సురేష్, మణికంఠ, అమర్నాథ్, భద్రయ్య, తొగటి శ్రీను పాల్గొన్నారు.

పిన్నెల్లిని గెలిపించాలని ప్రచారం

విశాలాంధ్ర-దుర్గి : రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తల్లి రాములమ్మ అన్నారు. రామకృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం మండల పరిధిలోని ఓబులేశునిపల్లె, గజాపురం, నిదానంపాడు గ్రామాల్లో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆమె ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా రామకృష్ణారెడ్డిని, ఎంపీగా ఆఖండ మెజార్టీలతో గెలిపించాలని ప్రజలను ఆమె కోరారు. ఆమె వెంట జవ్వాజి నాగమణి, మహిళలు పాల్గొన్నారు.

జనసేనకు బొర్రా రాజీనామా

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సత్తెనపల్లి నియోజక వర్గంలో జనసేన పార్టీ కీలక నేత, సత్తెనపల్లి సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు పార్టీకి రాజీనామా చేశారు. జనసేన పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. కూటమి పార్టీలలో సమన్వయ లోపాల వలన పార్టీకి రాజీనామా చేశారు. తదుపరి కార్యాచరణను త్వరలో ప్రకటిస్తానని తెలిపారు.

హుస్సేన్ నగరంలో వసంత కుమారి ప్రచారం

విశాలాంధ్ర-పెదకూరపాడు: పెదకూరపాడు మండలం పరిధిలోని హుస్సేన్ నగరంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంత కుమారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బూటకపు హామీ లతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న వారిని ప్రజలే తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ మొగులూరు అనిల్ కుమార్, ఎంపీటీసీ మంచిర్యాల బాబు, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈద సాంబిరెడ్డి, కేసర గంగాధర్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక కారంపూడి రోడ్, కరెంట్ ఆఫీస్ ఎదురు కాంప్లెక్స్ నందు గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయం ప్రారంభించిన పల్నాడు జిల్లా డీసీసీ అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్, వినుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెన్నా శ్రీనివాసరావు, సీపీఎం పార్టీ నాయకులు హనుమంతరెడ్డి, బొంకూరి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ మోదీ ఒంటెద్దు పోకడ భారత దేశానికి నష్టం వాటిలిందని ఈ తరుణంలో దేశానికి కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ అవసరం ఎంతైనా ఉందని ప్రజలు తమ ఓటును సక్రమంగా ఉపయోగించు కొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. చెన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై తమ అమూ ల్యమైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యాలయం వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్నంశెట్టి మనీ, అడపాల రత్తయ్య, మనోహర్, శివ గుద్దేటి, హరి, వసంత్, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన జూలకంటి బ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర-మాచర్ల: జరగనున్న సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్టు మాచర్ల నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి శ్యాం ప్రసాద్ తెలిపారు. ఆర్ఓ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ తొలి రోజు మాచర్ల అసెంబ్లీకి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా జూలకంటి బ్రహ్మారెడ్డి తరపున ఎన్డీఏ కూటమి నాయకులు 2 సెట్లు నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్టు ఆయన తెలిపారు. పత్రాలను ఎన్నికల సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించిన పిదప నామినేషన్ను స్వీకరించడం జరిగినట్లు రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు.

చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన కొమ్మాలపాటి

విశాలాంధ్ర-పెదకూరపాడు : నాపై నమ్మకంతో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా ఎంపిక చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుకి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఏడు అసెంబ్లీ, నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గాల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలనను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధమయ్యారని, జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను తరిమికొట్టడానికి ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు. పౌరుషాల గడ్డ పల్నాడుపై టీడీపీ జెండా ఎగురవేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు, జీవీ ఆంజనేయులు, వెన్న సాంబశివారెడ్డి, నరసరావుపేట టీడీపీ అభ్యర్థి అరవిందబాబు, అబ్బూరు మల్లి, షేక్ ముంతాజ్, పాటిబండ్ల బాలయ్య, మన్నెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు మళ్లీ ప్రపంచస్థాయి గుర్తింపు చంద్రబాబుతోనే : జీవీ సతీమణి

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్ర మహిళలకు మళ్లీ ప్రపంచస్థాయిలో మంచి గుర్తింపు రావాలంటే చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనే యులు సతీమణి లీలావతి. స్వయం సహాయక బృందాలు మొదలు వారిని వ్యాపారవేత్తలుగా, రాజకీయ నాయకత్వంలో ప్రోత్సహించడంలో చేసిన కృషే చంద్రబాబును మహిళా సాధికారి తకు పర్యాపదంగా నిలిపిందన్నారామె. ఈసారి రానున్న అయిదేళ్లలో ఆ పేరు ప్రఖ్యాతులు మరింత పెరిగేలా సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేశారని కొని యాడారు. గురువారం వినుకొండ 16వ వార్డు వైసీపీకి చెందిన 35 కుటుంబాలు ఆమె సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. వినుకొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు లీలావతి. అనంతరం మాట్లాడుతూ బాలికా విద్య నుంచి మహిళా సాధికారిత వరకు అన్ని విషయాలు ఆలోచించి, వారికి ఆర్థికంగా అండదండగా నిలిచేలా చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలు రూపొందించా రన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల్ని గెలిపించుకుంటే మహిళలందరికీ వైకాపా ప్రభు త్వం కంటే రెట్టింపు సంక్షేమం, రెట్టింపు సాధికారిత లభిస్తుందని హామీ ఇచ్చారు.

భార్యపై భర్త దాడి

విశాలాంధ్ర-తాడికొండ : అనుమానమే..... పెనుభూతమై భర్త దాడి చేసిన ఘటనలో భార్యకు తీవ్ర గాయాలైన సంఘటన. తాడికొండ సీఐ సిహెచ్ ప్రభాకర్ రావు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణా జిల్లా ఏ కొండూరు మండలం కృష్ణారావు గ్రామానికి చెందిన బి.దావకు నూజివీడు గ్రామానికి చెందిన రూపకు 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కుమారుడు, కుమార్తె ఉన్నారు. గత కొద్ది రోజుల క్రితం తాడికొండ మండలం మోతడక గ్రామానికి శుభకార్యానికి వచ్చారు. మరో యువకునితో రూప చనువుగా ఉండటం చూశాడు ఇది సహించలేని దావ తన భార్య రూపను పచ్చడి బండతో తలపై బలంగా కొట్టాడు. తలకు బలమైన గాయం కావడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య రూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త దావను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ జరుగుతుంది.

గత మెజారిటీకి ఒక్క ఓటు తగ్గినా నాది నైతిక పరాజయమే

- మంత్రి అంబటి రాంబాబు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : 2019 ఎన్నికల్లో నియోజకవర్గంలో 20,876 ఓట్ల మెజారిటీతో గెలుపొందిన తాను ఈసారి ఈ మెజార్టీ కన్నా ఒక్క ఓటు తగ్గినా నాది నైతిక పరాజయంగానే భావిస్తానని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఈ నెల 24వ తేదీన ఆయన వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అభ్యర్థిగా మూడోసారి నామినేషన్ దాఖలు చేయనున్నారు. దీన్ని పురస్కరించుకొని ఈ సమాచారాన్ని నియోజకవర్గానికి చేరవేసేందుకు ఆయన నియోజకవర్గ ద్విచక్ర వాహన సన్నద్ధ యాత్రను నిర్వహించారు. సత్తెనపల్లి, రాజుపాలెం, నకరికల్లు, చీమలమర్రి, గోళ్ళపాడు, ఇరుకుపాలెం గ్రామాల మీదుగా సత్తెనపల్లి చేరుకున్నారు. అనంతరం ఆయన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ నెలలో నియోజకవర్గంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం రోడ్ షో నిర్వహించిన తర్వాత మా కాన్ఫడెన్స్ లెవెల్ పెరిగినట్లు తెలిపారు. ఆరోజు జన సునామీ కనిపించిందని, ఆ విశ్వాసంతోనే ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయమని నాయకులకు పిలుపునిచ్చేందుకు నియోజకవర్గ స్థాయి బైక్ ర్యాలీని నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా మహిళా నాయకురాలు డాక్టర్ గీతా హాసంతి, పూర్వ గ్రంథాలయాల చైర్మన్ చిట్టా విజయభాస్కర్‌రెడ్డి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ అనుబంధ సంఘాల వారు పాల్గొన్నారు.

వైసీపీ గెలుపుకై రాష్ట్రవ్యాప్తంగా ఎస్టీలకు అవగాహన

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల అటవీ, కొండల ప్రాంతాల్లో ఉండే ఎస్టీ కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందా లంటే వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మేరాజోత్ హను మంత్ నాయక్ అన్నారు. గురువారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ గెలుపుకై రాష్ట్రవ్యాప్తంగా తాను పర్యటిస్తూ ఎస్టీలకు అవగాహన కల్పిస్తున్నానన్నారు. వినుకొండలో అసెంబ్లీ అభ్యర్థి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుని తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అలాగే నరసరావుపేట వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి పి.అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 175 స్థానాల్లో, 45 అసెంబ్లీ స్థానాలు, ఒక ఎంపీ స్థానం గెలిచేందుకు ఆయా ప్రాంతాల్లో ఎస్టీల ఓట్లు కీలకంగా ఉన్నాయన్నారు. ఒక గిరిజన మహిళ పి. పుష్పశ్రీని ఉప ముఖ్యమంత్రిగా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఐదేళ్ల చంద్రబాబు పాలనలో గిరిజనులకు ఎటువంటి ప్రాధా న్యత లేకుండా పోయిందన్నారు. గిరిజన ప్రాంతమైన పాడేరులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నెలకొల్పి, 500 లంబాడి తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత ముఖ్య మంత్రి కే దక్కిందన్నారు. గిరిజనులకు 40 వేల డీకే పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. మక్కెన జీవీ మెప్పు కోసం ఎన్ని గాంభిరాలు పలికిన యాదవులు బెదిరిపోరన్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి మాట్లాడుతూ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా బీసీకి చెందిన పి.అనిల్‌కుమార్‌యాదవ్ పోటీ చేస్తుంటే అవహేళన చేసి మాట్లాడటం తగదన్నారు.

అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి మండలం నందిగామ రోడ్డు వద్ద లారీలో అక్రమంగా తరలిస్తున్న బియ్యం పట్టుకున్నారు. రేషన్ బియ్యం(350 క్వింటాలు, 30 కిలోల బ్యాగులు)గా అనుమానిస్తున్నారు. రూరల్ పోలీసులు లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసుల నుంచి తమకు ఎటువంటి పేపర్లు అందలేదని సీఎస్ డీటీ అరుణ రెడ్డి తెలిపారు. శాంపిల్స్ తీసి ల్యాబ్‌కు పంపించి నిర్ధారణ చేస్తామని డీటీ తెలిపారు.

ప్రజల మనసు గెలిచిన నాయకుడు జగనన్న: మంత్రి

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజల మనసు గెలిచిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు నల్లకుంట ప్రాంతానికి చెందిన దాదాపు 30 కుటుం బాల వారు గురువారం మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరంతా శ్యామలానగర్ రెండో లైనులోని మంత్రి నివాసానికి చేరుకుని పార్టీ కండువాలు కప్పుకున్నారు. వీరందరినీ మంత్రి విడదల రజిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటింటికీ సంక్షేమం అందించిన గొప్ప ప్రభుత్వం తమదని చెప్పారు. ఏకంగా రూ.5 లక్షల కోట్ల లబ్ధిని డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ఈ రాష్ట్ర ప్రజలు తమ ప్రభుత్వ హయాంలో పొందారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంచలన పరిపాలన వల్లనే ఇదంతా సాధ్యమైందని అన్నారు. సచివాల యాల ఏర్పాటు పరిపాలనలో సరికొత్త విప్లవానికి తెరతీసిందని చెప్పారు.

వైద్యం, విద్య, వ్యవసాయం.. ఈ మూడు రంగాల్లో రాష్ట్రంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు ఎప్పటికీ నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేయడం ఎలానో టీడీపీకి బాగా తెలుసని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలపై విపరీతమైన కపట ప్రేమ కనబరిచే నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడు మాత్రమేనని దుయ్యబట్టారు. ఎల్లకాలం ప్రజలను మోసం చేస్తామంటే కుదరదని స్పష్టం చేశారు. ప్రజలకు అన్నీ తెలుసని మరోసారి మంచిని, గొప్ప నాయకుడిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. ప్రజలు స్వచ్ఛం దంగా వచ్చి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, ఇది ఎంతో గొప్ప విషయమని వెల్లడిం చారు. ప్రభుత్వం చేసిన మంచే ఇలాంటి కీలక పరిణామాలకు కారణమని తెలిపారు. తెలుగు దేశం పార్టీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే తమ నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై హత్యాయత్నాలకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలే టీడీపీకి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. టీడీపీ నుంచి ఓర్సు వెంకటేశ్వర్లు, ఓర్సు బాల వెంకట్రావ్, ఓర్సు అజయ్, ప్రసాద్, ఏసు, అజయ్ యాదవ్, ముసలయ్య తదితరులు వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ఇన్‌చార్జ్‌లు, అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియ షూరు

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను పెదకూరపాడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శ్రీరాములుకు పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి జంగా మల్లికార్జునరావు, స్వతంత్ర అభ్యర్థి గౌడుకట్ల అంకమ్మరావులు గురువారం అందజేశారు. ఎన్నికల సిబ్బంది నామినేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన పిదప నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి స్వీకరించారు.

నామినేషన్‌కు తరలివెళ్ళిన నాయకులు

విశాలాంధ్ర-దుర్గి: నర్సరావుపేట టీడీపీ పార్లమెంట్ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవ రాయలు గురువారం నామినేషన్ కార్యక్రమానికి దుర్గి మండలం నుంచి ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు వాహ నాల్లో తరలి వెళ్లారు. నామినేషన్ కార్యక్రమానికి వెళ్ళిన వారిలో మాజీ మండల ఉపాధ్యక్షుడు మేకల రామారావు, కోట రామయ్య, మేకల రామయ్య, శ్రీహరి, ఎస్.వెంకటేశ్వర్లు, సూరె కృష్ణ, భీమా అంజి, సురేంద్ర, మల్లె శ్రీను తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీదే

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పిడుగురాళ్ల మండలం కరాలపాడు గ్రామానికి చెందిన 20 కుటుం బాల టీడీపీ నాయకులు వైసీపీలో చేరారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో వీరు పార్టీలో చేరారు. ముత్యాలంపాడు గ్రామానికి చెందిన 30 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై వైసీపీలో చేరుతున్నట్లు తెలిపారు. కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి పేదవానికి అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పార్టీలో చేరిన వీరికి కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు.

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కుటుంబం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ పట్టణంలోని 31వ వార్డు నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు కుమార్తె మణికుమారి, అల్లుడు గంగాధర్ గురువారం వార్డులో పర్యటించారు. వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ వివరిస్తూ, ముందుకు సాగారు. ఇలాంటి అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఎమ్మెల్యేగా గెలవాలని, అందుకు మీ సహాయ సహకారాలు ఓటు రూపంలో ఫ్యాన్ గుర్తుకు వేసి బ్రహ్మనాయుడుకి సహకరించాలని కోరారు. అలాగే మన నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనీల్ కుమార్ యాదవ్‌కి కూడా ఫ్యాన్ గుర్తు పై తమ ఓటును వేసి గెలిపించాలని కోరారు.

గడ్డం రమణ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజకవర్గ పిరమిడ్ పార్టీ ఆఫ్ఇండియా ఎమ్మెల్యే అభ్యర్థిగా గడ్డం రమణ నామినేషన్ దాఖలు చేసారు. ఆమె మాట్లాడుతూ 2019లో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేయటం జరిగిందని, 2024లో రెండవ సారి నామినేషన్ వేసినట్లు ఆమె తెలిపారు.

కాంగ్రెస్ నుంచి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్: సత్తెనపల్లి పట్టణం 22వ వార్డుకు చెందిన మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు మాజీ కౌన్సిలర్ పసుపులేటి ఓంకార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం వార్డులో ఓంకార్‌తో పాటు 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరో తరగతి ప్రవేశపరీక్షకు హాల్ టిక్కెట్లు విడుదల

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని వి.రెడ్డిపాలెం గ్రామంలో గల ఏపీ మోడల్ స్కూల్‌లో ఈ నెల 21న జరిగే 6వ తరగతి ప్రవేశపరీక్షకు హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవినాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరమునకు సంబంధించి నిర్వహించే 6వ తరగతి ప్రవేశ పరీక్షకు ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో www.apms.apcfss.in అనే వెబ్‌సైట్ ద్వారా హాల్ టిక్కెట్లు డౌన్ లోడ్ చేసుకొని తీసుకొన్నవచ్చునన్నారు. తమ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరమునకు 6వ తరగతిలో మొత్తం 100 సీట్లు ఉన్నాయని అన్నారు. 6వ తరగతి ప్రవేశ పరీక్షకు 265 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకొన్నారన్నారు. మిగిలిన వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

టీడీపీలో చేరిన తోటకూర పరమేశ్వరరావు

విశాలాంధ్ర-విజయపురిసౌత్: వైసీపీ జిల్లా కార్యదర్శి తోటకూర పరమేశ్వరావుతో పాటు 50 మంది వైసీపీ కార్యకర్తలు మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో గురువారం విజయపు రిసౌత్‌లో తెలుగు దేశం పార్టీలో చేరారు. అలాగే చింతలతండా కు చెందిన 20 వైసీపీ కుటుంబాలు, సాగర్ క్యాంపుకు చెందిన 11 మంది వైసీపీ కుటుంబాలు బ్రహ్మారెడ్డి సమక్ష్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో పాత్లావత్ దూప్ సింగ్, మైలపల్లి నూక రాజు, తోటకూర బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారు నాయక్, మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, జనసేన అధ్యక్షుడు సాంబశివరావు, విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, గుండాల శ్రీను, సైదారావు తదితరులు పాల్గొన్నారు.

తెనాలిలో జనసేన ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణంలోని ప్రధాన వీధుల్లో తెలుగు దేశం, బీజేపీ, జనసేన పార్టీ కార్యకర్తలు గురువారం విస్తృతంగా ప్రచారం చేశారు. జనసేన తెనాలి నియోజకవర్గ అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నాదెండ్ల మనోహర్ గతంలో స్పీకర్‌గా నియోజకవర్గం అభివృద్ధికి నిర్విరామ కృషి చేశారని, పెదరావూరు నుండి నందివెలుగు వరకు రోడ్డును విస్తృత పరచి ప్రయాణాలకు ఆటంకాలు లేకుండా చేశారని, కార్యకర్తలు తమ ప్రచారంలో తెలిపారు.

ఉర్దూ పాఠశాలను సందర్శించిన ఉర్దూ డీఐ ఖాసీం

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నల్లచెరువులోని మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ ప్రాథమిక పాఠశాల స్కూల్ నంబర్ 95ను గురువారం ఉర్దూ డీఐ ఎండీ ఖాసీం సందర్శించి పాఠశాల రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల వార్షిక పరీక్షలో సాధించిన మార్కులను ఈ నెల 23లోపు ఆన్‌లైన్‌లో పొందుపరిచి, ప్రగతి పత్రాలను త్వరితగతిన రూపొందిం చాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల నమోదు కోసం ప్రణాళిక రూపొందించుకోవలసిందిగా సూచించారు.